# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 250 | హైదరాబాద్ | మంగళవారం | 24- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ భేటీ



2లో

## సహనాన్ని కోల్పోయా.. క్షమించండి

- జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన కమిషనర్



2లో

# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామక పత్రాలు యువతను అభినందించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియ మితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాడేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను విని యోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకు సాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి మిగతా 2లో...

## టిక్కెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు

- సిఎం రేవంత్ నిర్ణయాన్ని స్వాగించిన ఎగ్జిబిటర్స్
- సింగిల్ స్క్రీన్ బతకాలంటే ఇది మంచి నిర్ణయం
- అత్యవసర సమావేశంలో పలు అంశాలపై చర్చ





హైదరాబాద్,డిసెంబర్23ప్రజాక్షేత్రం:

ఒక్కో సినిమాకు ఒక్కోరకంగా టికెట్ ధరలు పెంచడం వల్ల సగటు ప్రేక్షకుడు ఇబ్బంది పడుతున్నాడని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. పెంచిన టికెట్ రేట్ల భారం మొత్తం ప్రేక్షకుడి మీదే పడుతోంది. ఏడాదిలో 80శాతం మిడిల్ బడ్జెట్ సినిమాలు వస్తున్నాయి. పెద్ద బడ్జెట్ సినిమాలకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకుడు ఆ నెలలో ఆ సినిమా చూసి మరో దానికి వెళ్లడం లేదు. దీంతో చిన్న, మిడ్ రేంజ్ సినిమాలు దెబ్బ తింటున్నాయని అభిప్రాయపడ్డారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చేది లేదని తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఎగ్జిబిటర్స్ సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ మిగతా 2లో..

## ప్రశాంతంతగా న్యూ ఇయర్ వేడుకలు

- హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



హైదరాబాద్,డిసెంబర్23ప్రజాక్షేత్రం:

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కీలక సూచనలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వేడుకలు నిర్వహించాలని, ఉల్లంఘనలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఏడాది రాచకొండ పోలీస్ శాఖ 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసిందని, 521 నిందితులను అరెస్ట్ చేయడం ద్వారా రూ. 88 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేసినట్లు సుధీర్ బాబు వెల్లడించారు. ఇంకా, 30 మందికి జీవిత ఖైదు విధించడం ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ చలామణి నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా, లోక్ అదాలత్ ద్వారా 11 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు పేర్కొంటూ, ప్రజల భద్రత కోసం పోలీసులు కృషి చేస్తుండటాన్ని ఆయన వివరించారు. అంతేకాకుండా.. మోహన్ బాబు ఘటనపై స్పందిస్తూ.. మోహన్ బాబు కేసులో దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, మోహన్ బాబు వాళ్ళు టైం అడిగారు ఆ టైం తరువాత అవసరమైన చర్యలు చేపడతామన్నారు సీపీ సుధీర్ బాబు. అవసరమైతే మోహన్ బాబుకు మరోసారి నోటీసులు జారీ చేస్తామని, బౌన్సర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. బౌన్సర్లకు ప్రత్యేక గై÷–లడైన్సును రూపొందిస్తామని, బౌన్సర్లు తోపులాటలు చేసి భయంకరమైన వాతావరణం క్రియేట్ చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. విజిబుల్ మిగతా 2లో...


## సందేశాత్మక చిత్రాలకు చోటేది

- జైభీమ్ లాంటి సినిమాలకు అవార్డులేవీ
- పుష్ప లాంటి పుష్ప సినిమాలకు అవార్డులా
- మంత్రి సీతక్క ఆవేదన




2లో

## ఇటుక బట్టీ గోడ కూలి నలుగురు చిన్నారులు మృతి



చండీగఢ్,డిసెంబర్ 23ప్రజాక్షేత్రం:

నిద్రిస్తున్న పిల్లలపై ఇటుక బట్టీ గోడ కూలింది. ఈ సంఘటనలో నలుగురు చిన్నారులు మరణించారు. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉందని పోలీసులు తెలిపారు. హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుడానా గ్రామంలోని ఇటుక మిగతా 2లో..

## భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

- వందే భారత్ రైలు త్వరలో స్లీపర్ కోచ్‌లు




న్యూఢిల్లీ, డిసెంబర్ 23ప్రజాక్షేత్రం:

భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు మిగతా 2లో..

# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

మెదటిపేజీ తరువాయి

సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శక మైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయి తీలతో



దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యా న్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించా రు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువ గా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరె పలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యా వరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వా లతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

## ఈ నెల 30న తెలంగాణ కేబినెట్ భేటీ

హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఈ నెల 30న రాష్ట్ర సచివాలయంలో జరగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో రైతు భరోసా, రేషన్‌కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై చర్చించే అవకాశం ఉంది.అలాగే భూమిలేని పేదలకు నగదు బదిలీ, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. వచ్చే నెల 14వ తేదీ నుంచి అమలుచేస్తామన్ని రైతు భరోసా పథకంపై కూడా చర్చించనున్నారు.

## సహనాన్ని కోల్పోయా..క్షమించండి

హైదరాబాద్,డిసెంబర్23ప్రజాక్షేత్రం:

హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ ÷ఖడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా' అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

## భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

మెదటిపేజీ తరువాయి

సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ రైల్వే జోన్ల నుంచి రైల్వేబోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి.

ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభించేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం వందే భారత్ స్లీపర్ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.

## టిక్కెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలు

మెదటిపేజీ తరువాయి

ఎగ్జిబిటర్లు కూడా స్వాగతించారు. ఏపీ ప్రభుత్వం కూడా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అనే అంశాలను పంచుకున్నారు. 'కొత్త సినిమా విడుదలైన రెండు, మూడు రోజులు అభిమానులు, కాలేజ్ స్టూడెంట్స్, యువత, మాస్ ఎక్కువగా చూస్తారు. టికెట్ ధరలు పెంచి, వారి నుంచి అత్యధిక వసూళ్లు చేయడం బాధాకరంగా ఉంది. అన్ని సినిమాలకు నిర్ణీత మొత్తంలోనే టికెట్ ధరలు ఉండేలా చూడాలని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజును కోరాం. ఈ క్రమంలో సీఎం రేవంత్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రీమియర్ షోల పేరిట రూ.1200 టికెట్ ధర పెడితే, అదే ధర ఉంటుందని చాలా మంది అనుకుంటున్నారు. ఇటీవల విడుదలైన 'పుష్ప' విషయంలోనూ అనేక రకాలుగా ధరలు నిర్ణయించారు.ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని కొంతమంది ఆంధ్రా ఎగ్జిబిటర్లు, నిర్మాతలు స్వాగతించారు. ఇది సింగిల్ స్క్రీన్ థియేటర్‌లకు మరో నాలుగేళ్ల పాటు ప్రాణం పోసినట్లు అయింది. ఎక్కువ మంది ప్రేక్షకులు సినిమా చూసి డబ్బులు రావాలనుకోవాలని కానీ, తక్కువ ప్రేక్షకులతో ఎక్కువ డబ్బులు వసూలు చేయలన్న నిర్మాతల నిర్ణయం సరైనది కాదని అన్నారు. 'బెనిఫిట్ షోలు, రేట్లు పెంచవద్దని మేం డిమాండ్ చేస్తున్నాం. సినిమా నిర్మాణ ఖర్చు ఎక్కువ అయిందని రేట్లు పెంచుతున్నట్లు నిర్మాతలు చెబుతున్నారు. కానీ, థియేటర్‌లో ఆక్యుపెన్సీ తగ్గుతోంది. ఏపీ ప్రభుత్వానికి కూడా వినతి పత్రం ఇచ్చాం. బెనిఫిట్ షోలకు అధిక రేట్లు వద్దని కోరాం. తెలంగాణ నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకొస్తామని అన్నారు. 'టికెట్ ధరల పెంపు, ప్రస్తుతం తారస్థాయికి చేరింది. రూ.1000 టికెట్ ధర అని చెప్పడంతో ప్రేక్షకుడు ముందుగానే సినిమాకు వెళ్లే యోచన చేయడం లేదు. రేటు తక్కువ ఉంటే, ప్రేక్షకులు బాగా వస్తారు. అమెరికా, చైనాలతో పోలిస్తే, భారత్‌లో సినిమా స్క్రీన్‌లు తగ్గిపోతున్నాయి. అమెరికాలో ముగ్గురు కలిసి సినిమా చూడాలంటే సుమారు 50 డాలర్లు ఖర్చవుతుందనుకుందాం. వారి సగటు వేతనం 5వేల డాలర్లు అనుకుంటే, అందులో ఒకశాతం మాత్రమే. కానీ, ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది. ఒక మధ్య తరగతి వ్యక్తి సగటు జీతం రూ.25వేలు అనుకుందాం. సినిమా చూడటానికి నలుగురున్న కుటుంబం వెళ్తే, రూ.1000 నుంచి రూ.1500 అవుతోంది. అంటే, జీతంలో ఐదారుశాతం సినిమా చూసినందుకు అయిపోతోంది. ఇక డబ్బులు ఉండటం లేదు. దీంతో చిన్న సినిమాలు చూడటానికి వాళ్లు థియేటర్‌కు రావటం లేదు. 'నిర్మాతలను మేం కోరేది ఒక్కటే.. ప్రేక్షకులు రెండు రకాలు.. డబ్బులున్న వాళ్లు మల్టీప్లెక్స్‌లో చూస్తారు. అక్కడి సౌకర్యాలకు అనుగుణంగా ధరలు పెంచుకోండి. మధ్యతరగతి వాళ్లు సింగిల్ స్క్రీన్‌లకు వస్తారు. ఇక్కడ టికెట్ ధర రూ.500 పెడితే ఎవరూ రావటం లేదు. పెంచిన టికెట్ ధరకు సరిపడా సౌకర్యాలు మా దగ్గర లేవు. దీంతో ప్రేక్షకులు తిట్టుకుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సింగిల్ స్క్రీన్ థియేటర్ల వాళ్లు సంతోషపడే నిర్ణయం తీసుకున్నారు' అని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు.

## 'స్వచ్ఛ ధర్మవరమే'లక్ష్యం

- డంప్ యార్డు నిర్మాణానికి శంకుస్థాపన
- ధర్మవరం మున్సిపల్ సమావేశంలో బడ్జెట్‌కు ఆమోదం
- మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం,డిసెంబర్23ప్రజాక్షేత్రం:

ధర్మవరం ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యం అని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమ వారం ధర్మవరం మండలంలోని తుమ్మలపల్లి - గ్రామంలో సుమారు రూ . 2 కోట్ల 23 లక్షలతో నూతన నూతనంగా డంప్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ధర్మవరం పురపాలక సంఘం సంబంధించిన వర్మి కంపోస్టు గత 8 సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉందని ప్రస్తుతం మరమ్మత్తుల పనులు పూర్తిచేసి నేడు పునః ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తద్వారా పురపాలక సంఘానికి ఒక సంవత్సర కాలంలో 90 రోజులకు 40 టన్నుల దాకా సేంద్రియ ఎరువు తయారుతోపాటు ఒక సంవత్సర కాలానికి రూ.14 లక్షలు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఒక రోజుకు 73 టన్నులు చెత్త ఉత్పత్తి జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. అలాగే వ్యక్తపదార్థాల సేకరణ కేంద్రం ద్వారా తడి , పొడి చెత్తలను వేరు చేయడం జరుగుతుందని అన్నారు. ధర్మవరం ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రాంతమని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రజలు విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉదార భావం కలిగిన వారందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని మంత్రి తెలిపారు. సమిష్టి కృషితో ధర్మవరం పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు పురపాలక సంఘం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా పరిశుద్ధ నీటి కారణంగా, దోమల వల్ల డేంగి డయోరియా, మలేరియా తదితర విష జ్వరాల బారిన పడకుండా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం నీటి ట్యాంకులను శుభ్రం కూడా చేయ లేక పోయిందని 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త గత ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిందని మంత్రి విమర్శించారు. రైతులకు నాణ్యమైన సేంద్రియ ఎరువులు అందించే క్రమంలో ఆ చెత్త నుంచే సంపద సృష్టించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర పథకాల ప్రజలు అవగాహన కలిగి అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. జన వికాస్ యోజన, అమృత్ తదితర పథకాల అమలు అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మించేందు కు అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. పుర పాలక సంఘంలో పని చేస్తున్న ఉద్యోగ ,సిబ్బంది సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా పురపాలక సంఘం అధికారులు కాలువల్లో మురికి నీరు , రోడ్లపై చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించా రు. అంతకుముందుధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ , తదితరులు పాల్గొని ప్రసంగించారు.అనంతరం మున్సిపల్ బ్జడెట్ సమావేశంలో పాల్గొన్నారు. ధర్మవరం పురపాలక సంఘం కార్యాలయంలో బ్జడెట్ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచర్ల శ్రీలక్ష్మి తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండా మేరకు ధర్మవరం పురపాలక సంఘం 20 24-25 సంవత్సరంలకు సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 25 26 సంవత్సరమునకు తయారు చేయబడిన బడ్జెట్ అంచనాలు మంత్రి ,కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఆమోదించారు.

## ప్రశాంతంతగా న్యూ ఇయర్ వేడుకలు

మెదటిపేజీ తరువాయి

పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. కమిషనరేట్ పరిధి నేర వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. 'ఈ ఏడాది నమోదైన 33,084 కేసుల్లో 25,143 కేసులు పరిష్కరించాం. 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాం. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిషనరేట్‌గా రాచకొండ నిలిచింది. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడింది. అందులోనూ అగ్రస్థానంలో నిలిచాం. సంచలనం సృష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. వివిధ కేసుల్లో 160 మందికి శిక్ష ఖరారైంది. లోక్ అదాలత్‌లో 11,440 కేసులతో పాటు 70,791 పెట్టీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ ఏడాది డయల్ 100 ద్వారా 2,41,742 ఫిర్యాదులు వచ్చాయి. అన్ని విభాగాల్లో కలిపితే క్రైమ్ రేటు 4? మాత్రమే పెరిగింది. గతేడాదితో పోలిస్తే హత్యకేసుల్లో ఎలాంటి మార్పు లేదు. చోరీ కేసులు 6?, డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు 23? తగ్గాయి. రూ.88.25 కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశాం. మొత్తం 521 మంది డ్రగ్ నేరస్థులను అరెస్ట్ చేశాం. ఆ నిందితులపై 165 రౌడీషీట్లు ఓపెన్ చేశాం. ఎన్నికల సందర్భంగా రూ.16 కోట్ల నగదు, మద్యం సీజ్ చేశాం. సైబర్ బాధితులకు రూ.22 కోట్లు రిఫండ్ అయ్యేలా చర్యలు చేపట్టాం అన్నారు. కమిషనరేట్ పరిధిలో హద్దు దాటే బౌన్సర్లపై తీవ్ర చర్యలు ఉంటాయి. భయానక వాతావరణాన్ని సృష్టించడంతో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసి దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## సందేశాత్మక చిత్రాలకు చోటేది

ములుగు,ప్రజాక్షేత్రం:

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సిని మాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సా హకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

## ఇటుక బట్టీ గోడ కూలి నలుగురు చిన్నారులు మృతి

మెదటిపేజీ తరువాయి

బట్టీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి తమ పిల్లలతో కలిసి అక్కడ నిద్రించారు. అయితే ఇటుక బట్టీ గోడ కూలి వారిపై పడింది. ఈ సంఘటనలో నలుగురు పిల్లలు మరణించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను మూడు నెలల చిన్నారి నిషా, ఐదేళ్ల నందిని, తొమ్మిదేళ్ల వయస్సున్న సూరజ్, వివేక్‌గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన గౌరి అనే ఐదేళ్ల బాలిక పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. హిసార్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఐదుగురు చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లా బాదవ్ గ్రామానికి చెందినవారని పోలీస్ అధికారి వెల్లడించారు.

## పివికి ప్రముఖుల నివాళి

- తెలుగు వాడైనందుకు గర్వకారణమని వెల్లడి



హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎస్ వేణుగోపాలాచారి, పివి కుటుంబ సభ్యులు వాణి తదితరులు పివి ఘాట్ వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పివి తెలుగు వాడైనందుకు గర్వకారణమని అన్నారు. ఆయన సంస్కరణలు దేశానికి మార్గం చూపాయని అన్నారు. దేశాన్ని క్లిష్ట సమయంలో ఆదుకున్నారని అన్నారు. పివి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీవీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూదేవానికి దిశాదశ చూపిన నేతని అన్నారు. ఆయన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివన్నారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ సోషియేషన్ సంగారెడ్డి అధ్యక్షునిగా కొండాపూర్ మండల డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదీప్



**కొండాపూర్,డిసెంబర్23(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగులు ఆఫీస్ సబార్డినేట్ నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు ఒకే వేదిగా తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ సోషియేషన్ సమావేశం సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ప్రతీ రెవెన్యూ ఉద్యోగి యొక్క సంక్షేమమే పరమావధిగా లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్ళబోతున్నామన్నారు.తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ సోషియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన కొండాపూర్ డిప్యూటి తహశీల్దార్ మర్రి ప్రదీప్ ని మండల రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతీ రెవెన్యూ ఉద్యోగి సంక్షేమం కోసం పని చేస్తానని, ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం' రైతుల సమస్యలకు సంజీవినిలా పని చేయగలదని పేర్కొ న్నారు. గ్రామస్థాయిలి రెవెన్యూ అధికారులను తిరిగి నియమించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణి యమని, రైతులకు ఉపయోగకరమన్నారు.రెవెన్యూ ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేసి ఇటు రైతులు అటు ప్రభుత్వానికి అనుసంధానుగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కష్టపడి పనిచేస్తామని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావరి మహాదేవ్, ఆంజనేయులు రమేష్,అనంతయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా, డిసెంబర్23( ప్రజాక్షేత్రం):**

విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులరైజ్ చెయ్యాలనే ప్రధాన డిమాండ్ తో పాటు వేతనం పెంపు, పి ఆర్ సి అమలు వంటి పలు డిమాండ్లతో 18 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులని ఈరోజు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదురుగ వారు నిర్వహిస్తున్న దీక్ష శిబిరం స్థలానికి వెళ్లి సంఘీభావం తెలిపిన వికారాబాద్ జిల్లా %దీ=ూ% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉద్యోగుల సమ్మె పట్ల ప్రభుత్వం వ్యవహారిస్తున్న తీరు వారికి, వారి కుటుంబాలకి బాధని మిగిలిస్తుంది.తాము అధికారంలోకి రాగానే చిటికెలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అవన్ని మర్చిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.నిధుల కేటాయింపులో కూడా విద్యాశాఖకి ముందుగా చెప్పినట్టుగా కాకుండా తక్కువగా కేటాయించటం ఈ ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పట్ల ఉన్న నిర్లక్షానికి నిదర్శనం.విద్యాశాఖకి మంత్రివర్యులు లేని ఈ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలోని ఉద్యోగుల సమస్యలు పట్టించుకునే నాథుడు లేడు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రామస్వామి, కృష్ణ, రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు, మాజీ సర్పంచ్ ల సంఘం వికారాబాద్ మండల అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, నాయకులు సత్యయ్య గౌడ్, మైనారిటీ నాయకులు గయాజ్, గఫ్ఫార్ నాయకులు పడిగళ్ళ అశోక్ మాజీ కౌన్సిలర్ లక్ష్మన్, బంటారం మాజీ ఎంపిటిసి అల్లపురం శ్రీనివాస్, గాండ్ల మల్లికార్జున్, ఇంజనీర్ మల్లేష్, కొత్రేపల్లి ఇస్మాయిల్, కాషాయ్య, యువ నాయకులు సుభాన్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు బురాన్ పల్లి అనిల్, యువనాయకులు మంగలి ప్రవీణ్ కుమార్, శివరాం నగర్ కిషోర్, కోటాల గూడెం మహిపాల్, వీర్లపల్లి జైపాల్, వెంకట పూర్ తండా శీను, ఎన్నెపల్లి వరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఊర కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి

- సుమారు 50-70వేల నష్టం వాటిల్లిందని బాధితుడి ఆవేదన



**పెద్దేముల్ డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

ఊర కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి చెందిన ఘటన గాజీపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామానికి చెందిన బుద్దారం లక్ష్మప్ప అనే గొర్రెల కాపరి, రోజు మాదిరిగానే తన దగ్గర ఉన్న గొర్రెలను మేత కోసం అటవి ప్రాంతానికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో తన ఇంటి ఆవరణలో ఉన్న షెడ్డులో కొన్ని గొర్రె పిల్లలను బంధించి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో ఊర కుక్కలు గుంపుగా వచ్చి గొర్రె పిల్లలపై స్వైర విహారం చేయడం ద్వారా అక్కడికక్కడే పది గొర్రె పిల్లలు మృతి చెందాయి. మరికొన్ని తీవ్రంగా గాయపడినట్లు ఆయన తెలిపారు . కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల ఆస్తి విలువ రూ.50వేల నుండి 70 వేల వరకు నష్టపోయామని బాధితుడు.. కాపరి బుద్దారం లక్ష్మప్ప వాపోయారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని కోరాడు. వీధుల్లో స్వైర విహారం చేస్తున్న కుక్కలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# బలిజపల్లి గ్రామపంచాయతీ విలీనంపై భగ్గుమన్న గ్రామస్తులు

- వనపర్తి, ఘనపురం వెళ్లే దారిపై ధర్నా, రాస్తారోకో
- గంటల కొద్ది ధర్నా, రాస్తారోకో చేయడంతో ప్రయాణికుల అవస్థలు
- విలీన ప్రక్రియ ఆపే వరకు ఆందోళనలు చేస్తామని గ్రామస్తుల హెచ్చరిక
- విలీన ప్రక్రియ జరగకుండా న్యాయం చేస్తానని చిన్నారెడ్డి హామీ



**వనపర్తి డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పెద్దమందడి మండలం లోని బలిజపల్లి గ్రామాన్ని జంగమయ్యపల్లి గ్రామపంచాయతీలో విలీనం చేస్తున్నారనే



వదంతులతో బలిజపల్లి గ్రామస్తులు భగ్గుమన్నారు. గ్రామస్తులంతా ఒక్కటై వనపర్తి, ఖిల్లా గణపురం వెళ్లే దారిపై ధర్నా, రాస్తారోకో చేయడంతో సుమారు మూడు గంటల పాటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి, ఖిల్లా గణపురం ఎస్సై లు సంయుక్తంగా సంఘటన స్థలానికి చేరుకొని తమ బలగాలతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బలిజపల్లి తాజా మాజీ సర్పంచ్ డాక్టర్ జయంతి ధర్నా, రాస్తారోకో లో పాల్గొని గ్రామస్తుల తరపున మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేర్వేరు జంగమయ్య పల్లి గ్రామపంచాయతీలో ఉన్న బలిజపల్లి గ్రామాన్ని 2017 లో విలీనం చేయించి రెండు గ్రామాలను వేర్వేరుగా ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి తన రాజకీయ స్వలాభం కోసం రెండు గ్రామాలను ఒకటి చేసి మండలం ఏర్పాటు చేయిస్తానంటూ లోలోపల తన స్వార్ధ బుద్ధిని ప్రదర్శిస్తూ బలిజపల్లి గ్రామాన్ని విలీనం చేసే కుట్రలో భాగస్వామి అయ్యారని ఆరోపించారు. బలిజపల్లి గ్రామాన్ని విలీనం చేస్తే గ్రామస్తులు ఊరుకోరని హెచ్చరించారు. ఒక పర్యాయం రెండు గ్రామపంచాయతీలుగా ఏర్పడి అభివృద్ధి చేసుకున్న గ్రామపంచాయతీలను తిరిగి జంగమయ్యపల్లి గ్రామపంచాయతీలో ఒకటిగా చేసి రెండు గ్రామాల మధ్యన ఘర్షణ వాతావరణం ఏర్పరచడం సరికాదన్నారు. బలిజపల్లి గ్రామపంచాయతీని యధావిధిగా కొనసాగించాలంటూ రోడ్డుపై ధర్నా, రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి లు సంఘటనా స్థలానికి చేరుకుని చర్చలు జరిపారు. అలాగే గ్రామానికి చెందిన మరికొందరు ప్రముఖ నాయకులు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తాను ముఖ్యమంత్రితో చర్చించి బలిజపల్లి గ్రామాన్ని విలీనం కాకుండా తగిన చర్యలు చేపడతానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. అదే సమయంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం కూడా జిల్లా కలెక్టర్ తో చర్చించి గ్రామస్తుల అభీష్టం మేరకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి ధర్నా, రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో గిరిజాదేవి, శశివర్ధన్ రెడ్డి, సత్యశీలారెడ్డి, సంజీవరెడ్డి, నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూపల్లివి ఉత్తర ప్రగల్బాలు

- పార్టీలు మారినంత మాత్రాన చేసిన అభివృద్ధి నిజం కాకుండా పోతుందా..?
- యాసంగికి నీళ్లు లేవు అనడం ప్రభుత్వ అసమర్ధతనే
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మంత్రి జూపల్లివి ఉత్తరప్రగల్బాని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పాలమూరు, రంగారెడ్డి పనులను పూర్తిచేస్తే 10 శాతం పూర్తి చేయలేని అసమర్ధ ప్రభుత్వం రేవంత్ రెడ్డిదని దుయ్యబట్టారు. పార్టీలు మారినంత మాత్రాన అభివృద్ధి నిజం కాకుండా పోతుందా అని అన్నారు. యాసంగికి నీళ్లు లేవు అనడం ప్రభుత్వ అసమర్ధత అని ఆక్షేపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అని అన్నారు. యాసంగి సీజన్ లో ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఎలా ఇవ్వాలన్నదే నీటిపారుదల శాఖ మంత్రి బాధ్యత తీసుకొని నీళ్లు ఎన్ని ఉన్నాయి.. ఎంత స్టోరేజ్ ఉందిఅని రైతులకు ముందే తెలపాలన్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో వర్షాలు పడి 35 రోజులు ఎడతెరిపిలేని వరదలు రావడంతో దాదాపు 25 నుంచి 30 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని ఎలా ఒడిసి పట్టుకోవాలో తెలియని ప్రభుత్వ పెద్దలకు ఇరిగేషన్ బోర్డు సమావేశం పెట్టకుండా అవగాహన రాహిత్యంతో జూరాలలో నీళ్లు లేవు కాబట్టి యాసంగికి నీళ్లు ఇవ్వలేమని రామన్పాడు వరకు మాత్రమే నీళ్లు ఇస్తామని చెప్పడం విడ్డూరమన్నారు. జూరాల నుండి కొడంగల్ కు ఎత్తిపోతల పథకం వృధా అని విమర్శించారు. పక్క నియోజకవర్గంలో ఫోటోలు పెట్టుకునే సంబరం తప్ప జూపల్లికి ప్రజలకు మంచి చేసే ఆలోచన లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య వాకిటి శ్రీధర్ కురుమూర్తి యాదవ్ కృష్ణా నాయక్ కరుణశ్రీ వనం రాములు విజయ్ కుమార్ పృథ్వీరాజ్ జగనాదం నాయుడు తిరుపతయ్య బాలరాజు నందిమల్ల అశోక్ మాణిక్యం చంద్రశేఖర్ నాయక్ జాతులు నాయక్ రాజశేఖర్ దిలీప్ రెడ్డి మతిన్ చిట్యాల రాము సునీల్ వాల్మీకి రమేష్ మంద రాము తదితరులు పాల్గొన్నారు.

# బచ్చు రాముకు ఘన సన్మానం


**వనపర్తి డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం:**

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ను పలువురు ప్రముఖులు ఘన సన్మానం చేశారు. బచ్చు రాముకు ఇటీవల గౌరవ డాక్టరేట్ పట్టా రావడంతో సోమవారం బిజెపి నాయ కుల తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజకీయ పరం గా బిజెపి లో పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తూ ఆర్యవైశ్య సంఘంలో మంచి గుర్తింపు పొందిన బచ్చు రామును ప్రతి ఒక్కరూ అభి నందించి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు సీతా రాములు



నాయకులు లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి చిత్తారి ప్రభాకర్ కుమారస్వామి కృష్ణ గౌడ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు సుమన్ దేవరాజు బచ్చు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ 72వ బిజెపి బూత్ అధ్యక్షురాలిగా వాణి వెంకటేష్



**శంకర్ పల్లి డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

బీజేపీ బలోపేతానికి మున్సిపాల్టీలో బూత్ కమిటీలు వేస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గుండ్ర మధుమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ పరిధి రెండవ వార్డు గణేష్ నగర్ 72వ బూత్ కమిటీ అధ్యక్షురాలిగా వాణి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కో కన్వీనర్ మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీలు వేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశానికి సుస్థిర పాలన అందించే సత్తా ఒక్క బీజేపీకే ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, నాయకులు రవి, రాము, రాజేష్, వంశీ, శ్రీకాంత్ ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సాంకేతిక సమస్యలు

- సర్వర్ రాక యాప్ ఓపెన్ కావడం లేదు
- దీంతో గడువులోగా సర్వే పూర్తి చేయడం
- సాధ్యపడదని అధికారులు వెల్లడి.



**పెద్దేముల్ డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి సంబంధించి సర్వేలో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయని అధికారులు వెల్లడించారు. సోమవారం పెద్దేముల్లో సర్వే నిర్వహిస్తుండగా సర్వర్ రాక, సర్వే చేయడం ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. కాగా ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఇండ్లను వెతికి సర్వే చేస్తున్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను పొందుపరిచే ప్రత్యేక యాప్ లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని వారు తెలిపారు. దీంతో సకాలంలో వివరాలు నమోదు కావడం లేదని అధికారులు తెలిపారు. ఈ మేరకు సర్వే నమోదుకు సంబంధించి మరి కాస్త గడువును పొడిగించాలని అధికారులు కోరారు.

# క్రీస్తు పుట్టుక నిరీక్షణ ఫలం

- ఏసు అంటే రక్షకుడు
- ఆయన జననం రక్షణోదయం
- ఆ మహనీయుడి పుట్టుక ఒక సంచలనం
- ప్రభువు రాకతో విశ్వాసుల ఎదురుచూపులు ఫలించాయి
- క్రీస్తు ఉదయించిన క్రిస్మస్ సందర్భంగా పండుగ చేసుకున్నారు






**సిరివెళ్ల,డిసెంబర్23 (ప్రజాక్షేత్రం):**

సిరివెళ్ల మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో విమల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సెమీ క్రిస్మస్ వేడుకలను స్కూల్ యాజమాన్యం కలిసి క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు.ఎర్రగుంట్ల విచారణ రేవరెట్ ఫాదర్ ఎస్ ప్రకాష్ ,హెచ్ఎం అన్నా గ్రేస్ మాట్లాడుతూ క్రీస్తు పుట్టుకను గురించి సిస్టర్లకు,ఉపాధ్యాయు లకు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.దేవుడు ఐదు రోజులపాటు ఈ అందమైన విశ్వాన్ని సృష్టించాడని బైబిలు చెబుతున్నది. ఆరో రోజు ఈ విశ్వం అనుభవానికి మహా మేధా సంపన్నుడిగా మానవుడిని సృష్టించాడు. వారిని, వాటన్నిటినీ చూసి ఆనందించమన్నాడు. ఆ తోట మధ్య ఉన్న చెట్టు ఫలాలు మాత్రం తాకొద్దనీ, తినొద్దని హవ్వా, ఆదాములను హెచ్చరించాడు దేవుడు. 'మంచి చెడ్డల వృక్షమొకటి ఉంచినాను ఈ తోట లోపల. ముట్టవలదు ఈ ఫలము మీరలు గట్టి యాజ్ఞ ఇదే!' (రక్షణోదయం) అని ఆజ్ఞాపించాడు. సాతాను సర్పం. హవ్వా, ఆదాముల మధ్యలో ప్రవేశించింది. దేవుడు తినొద్దన్న ఫలాన్ని హవ్వ చేతికి అందించింది. దేవుడి ఆదేశాన్ని మీరారు. మోయలేని మాయ ఇద్దరినీ ఆవహించింది. ఆజ్ఞ మీరిన హవ్వా, ఆదాములు దేవుడి ముఖం చూడలేక దుఃఖ క్రాంతులైపోయారు. తమను రక్షించమని వేడుకున్నారు. పూర్వభాగ్యం కలుగజేయమని కోరుకున్నారు.సాతాను ప్రభావానికి లోనైన హవ్వా, ఆదాములను దేవుడు మన్నించాడు. సర్పానికి ఘాటైన హెచ్చరికలు చేశాడు. నీకునూ సంతానమునకు వైరము కలుగజేసెదను అన్నాడు.ఈ మానవ సంతానానికి దేవుడి రక్షణ కావాలని సూచించారు ప్రవక్తలు. 'ప్రభువు తానే ఒక సూచన మీకు చూపును. కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.అని ప్రవచించాడు. యెషయా ప్రవక్త. ప్రవక్త మీకా బెత్లెహేం గురించి, దాని భాగ్యం గురించి చెప్పినప్పుడే క్రీస్తు రాక గురించి సూచన జరిగింది. ఆయన వచ్చి మానవాళికి మహా మార్గంగా నిలుస్తాడన్న సూచన జరిగింది. ఇలా సాక్షాత్తూ యెహోవా దేవుడు సూచన చేశాక, ఇర్మియా లాంటి ప్రవక్తలు, మోషే లాంటి విమోచకులు, క్రీస్తుకు ముందు రాజైన దావీదు మహారాజు, భక్తులూ ఎంతో కాలం క్రీస్తు రాకకోసం ఎదురుచూశారు.ఆ నిరీక్షణ ఫలితమే క్రిస్మస్ పర్వం. బెత్లెహేంలో దైవ కుమారుడైన క్రీస్తు ఉదయించాడు. ఒకపశువుల పాకలో కన్యకగర్భం నుంచి జన్మించాడు. పచ్చిక పొలాల్లో తమ పశువులకు కాపలా కాస్తున్న కాపర్లకు దూతలు వచ్చి శుభవార్త చెప్పారు. ఎవరూ నమ్మలేదు. ఆ వెంటనే నీలి నింగిలో ఒక పెద్ద చుక్క పొడిచింది. దానికో పెద్ద తోక. ఈ తోక చుక్క ఉదయించడానికీ, మహాత్ముల జననానికీ చాలా సంబంధాలు ఉన్నాయని దూతలు చెబితే కాపర్లు విన్నారు. అందుకే బెత్లెహేంలో ఏదో జరుగుతుందని హుటాహుటిన వెళ్లారు. మరియ చేతి పొత్తిళ్లలోని శిశువును దర్శించారు. బాలయేసు కాంతి చూసి 'అర్ధరాత్రి సూర్యుడు పొడిచాడా' అని ఆశ్చర్యపోయారు. తమ పేద ఊరిలో ఇదో వింతైన సంఘటన అని ఎగిరి గంతులేశారు.'ఇంతటి మహనీయుడు ఈ పశువులు మేసే కొట్టంలో పుట్టడం ఏమిటా?' అని బాధపడ్డారు. కానీ, యోసేపు, మరియలు పుణ్య దంపతులు. వీరు నజరేతు నివాసులు. జనాభా లెక్కలు రాయించుకోడానికి తమతమ పూర్వీకుల ప్రదేశాలకు వెళ్లాలి. ఈ నేపథ్యంలో వీరిద్దరూ తమ పూర్వుల భూమియైన బెత్లెహేం పురానికి వచ్చారు. బెత్లెహేం, నజరేతు మధ్య దూరం 90 కిలోమీటర్లు. నిండు గర్భిణి మరియ. ఒక్క సత్రం కూడా ఖాళీ లేదు. మనసున్న 'మనిషి' కనిపించలేదు. ఆ రాత్రి విషమ పరీక్ష. చేసేది లేక, ఆ దగ్గరలోని పశువుల పాకలోనికి వెళ్లారు. అక్కడే కన్య మరియ ప్రభువుకు జన్మ ఇచ్చింది. ఆ చీకటి రాత్రి కాస్త పట్టపగలల్లే మారిపోయింది. పుట్టగానే వెలుగులు పంచిన ప్రభువు.ఈ శకానికి కర్త అని విశ్వాసుల నమ్మకం. ఆయన జీవితం ఆదర్శమయం. ఆయన మాటలు సదా స్మరణీయం. క్రీస్తు మార్గం సదా ఆచరణీయం.ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలోవిమల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఫాదర్ ఎస్ ప్రకాష్ హెచ్ఎం అన్నా గ్రేష్,మదర్ ఫ్లవరి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బూతుపూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో టీచర్ల కొరత



**బూతుపూర్ డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

మద్దిగాట్ల గ్రామంలో అప్పరు ప్రైమరీ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను ఇద్దరిని బదిలీ చేశారు. సోషల్ మరియు గణితం సంబంధించిన ఉపాధ్యాయులను బదిలీ చెయ్యడంతో విద్యార్థులు చదువు కు ఇబ్బంది కలుగుతుంది అని ఆ గ్రామ పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ గ్రామం లో అంబెడ్కర్ యూవజన సంఘం నాయకులు సురేష్, సంఘం సభ్యులు, మరియు మాజీ ఎం పి టి సి తమన్నా గౌడ్, అందరూ కలిసి సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించకపోతే మేము మా గ్రామస్తులం కలిసి ఎమ్మెల్యే ని కూడా కలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో, అంబెడ్కర్ యూవజన సంఘం అధ్యక్షులు సురేష్, మాజీ ఎం పి టి సీ తమన్నా గౌడ్ మరియు, రాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పొలానికి వెళ్లడానికి దారిని కల్పించండి

- ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకున్న దస్తప్ప

**పెద్దేముల్ డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

తన పొలానికి వెళ్లడానికి దారిని కల్పించాలంటూ బుడిగజంగం దస్తప్ప సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకున్నాడు. పెద్దేముల్ మండల పరిధిలోని దుగ్గాపూర్ గ్రామానికి చెందిన బుడిగజంగం దస్తప్పకు రెండు ఎకరాల పొలం ఉంది. అయితే తన పొలానికి వెళ్లాలంటే ఇతరుల పొలం నుండి వెళ్లాల్సి ఉండగా, కొన్ని సందర్భాలలో తమ పొలం నుండి వెళ్లొద్దంటూ తనతో వాదించారంటూ దస్తప్ప పేర్కొన్నారు. తన పొలంలో పండించిన పంటను ఇంటికి తరలించాలంటే, ఎలాంటి వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. తమను పక్క పొలం వారు వాహనాలను తీసుకెళ్ల నివ్వకుండా పలుమార్లు అడ్డుకున్నారని, దీంతో పండించిన ధాన్యాన్ని నెత్తిమీద మోయవలసిన దుస్థితి ఉందని వాపోయాడు. ప్రభుత్వం స్పందించి తన పొలానికి దారిని కల్పించాలని అధికారులను కోరాడు.

## 2018 బ్యాచ్ పరిశోధక విద్యార్థుల సబ్మిషన్ గడువును సంవత్సర కాలం పొడిగించాలి

- ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్,ఓఎస్డికు వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు.



**హైదరాబాద్ డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మరియు పీ.హెచ్డీ పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ...2018 సంవత్సరంలో జాయిన్ అయిన పీహెచ్.డి విద్యార్థులు కరోనా లాక్ డౌన్ వల్ల 2020 నుండి 2022 వరకు రెండు సంవత్సరాల కాలంపాటు పరిశోధన ఆగిపోయింది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి మొదటి తరంగా పరిశోధన చేస్తున్న విద్యార్థులకు పెల్లోషిప్స్ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగింది.అనేక ఆర్థిక సమస్యలతో సతమవుతున్న సందర్భంలో యూనివర్సిటీ యంత్రాంగం డెడ్ లైన్ లు పెట్టడం వల్ల అనేక ఇబ్బందులకు గురై సబ్మిషన్ చేయలేకపోతున్నారు.పీ.హెచ్డీ పరిశోధనకు మాకు అదనంగా సంవత్సరకాలం పాటు గడువును పొడగించాలనీ, ప్రోగ్రెస్ సెమినార్-2 కు మరియు రిసెర్చ్ డిజైన్ సెమినార్ కు కూడా అనుమతి ఇవ్వాలని అదేవిధంగా ప్రీ పీహెచ్డీ విద్యార్థులు మరోసారి పరిక్ష రాసేందుకు అనుమతి కల్పించాలని కోరడం జరిగింది. 2016-17 బ్యాచ్ పరిశోధకుల సబ్మిషన్ కు కూడా అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది.దీనికి రిజిస్ట్రార్,ఓ.ఎస్.డి సానుకూలంగా స్పందించారు. వీసీ గారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, డిబిఎస్ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్,టి ఎస్ పీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు వలిగొండ నరసింహా, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అరుణ్, విద్యార్థి నాయకులు కాంతి ప్రణయ్ కుమార్, కాంపాటి వెంకన్న, సామ్రాట్ అజయ్, జన్నపాల మహేష్, సైదులు, వంశీ, ఆంజనేయులు, శరాంమూర్తి, అరవింద్ వివిధ విభాగాల పరిశోధక విద్యార్థు లు శ్రీనివాస్, వాణి, అలేఖ్య, నాగమ్మ, చందు, వెంకటేష్, రాకేష్, రాఘ వేంద్ర ప్రసాద్, రవి, సంపత్ కుమార్, నాగేశ్వరరావు, ప్రవీణ్, కొమరయ్య, మృత్యుంజయ్, హేమ సుందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరూరి గ్రామంలో డాక్టరు నియమించాలని ప్రజావాణిలో వినతిపత్రం అందజేత



**వలిగొండ,డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ అధ్యక్షులు చిలక మర్రి కనకాచారి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆరూరి గ్రామంలో డాక్టర్ లేక రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి డీఎంహెచ్వో దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు వారు స్పందించి డాక్టర్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతం

- మండల పార్టీ అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్



**శంకర్‌పల్లి డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

గ్రామాలలో బూత్ కమిటీల ద్వారా బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడు బసగళ్ల రాములు గౌడ్, బూత్ ఇన్చార్జి భయానంద్ తెలిపారు. మండల పరిధి మహారాజ్ పేట్, దొంతాన్ పల్లి గ్రామాలలో సోమవారం బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. మహారాజ్ పేట్ గ్రామ 105,106 బూత్ కమిటీ అధ్యక్షులుగా కుమార్, దాస్, దొంతాన్ పల్లి గ్రామ బూత్ 106 అధ్యక్షుడిగా చంద్రశేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ బూత్ కమిటీ ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తానన్న రైతు భరోసా ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సురేష్, రాకేష్, రామ్ చందర్, సంతోష్, దశరథ్, లక్ష్మణ్, రాజు, సోమయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## టీచర్ కొడుతున్నాడని పిల్లల తల్లిదండ్రుల ఆందోళన




**దమ్మపేట,డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండల పరిధిలోని గండగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఒక టీచర్ తరచుగా పిల్లలను కొడుతున్నాడని పిల్లల తల్లిదండ్రులు అందరూ కలిసి క్లాస్ రూమ్ లోకి తాళాలు వేసి ఆందోళన చేశారు.గత రెండు రోజుల క్రితం 10వ తరగతి చదువుతున్న ఒక బాబును కొట్టగా చెవులో నుంచి రక్తస్రావం జరిగి తీవ్ర ఇబ్బంది పడ్డాడని,గత ఆరు నెలల నుంచి ఈ పాఠశాలలో ఇదే సంఘటనలు జరుగుతున్నాయని,ఎవరైతే పిల్లల పట్ల విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారో ఆ టీచర్ ని విధుల నుంచి తొలగించాలని ఆందోళన చేపట్టారు.

## బ్రాహ్మణ సంక్షేమ వేదిక వారి ఆధ్వర్యంలో అర్చకులుకు సన్మాన మహోత్సవం




**విశాఖపట్నం,డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

సనాతన ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణులదే ముఖ్య పాత్ర అని విశాఖపట్నం శ్రీ కంచి కామకోటి శంకరమఠం కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ టీ రవిరాజు అన్నారు.విశాఖపట్నం బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఆలయ అర్చకులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ టీ రవిరాజు మాట్లాడుతూ ధర్మమార్గం చూపించే మార్గదర్శకులుగా బ్రాహ్మణులు గుర్తింపు పొందారన్నారు. దేవాలయాల పరిరక్షణ కోసం, బ్రాహ్మణుల ఐక్యత కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. బ్రాహ్మణులు ఎవ్వరి మీద ఆధారపడకుండా స్వశక్తి తో పైకిరావాలని అలాంటి తెలివితేటలు బ్రాహ్మణులకు మాత్రమే ఉన్నాయన్నారు. బ్రాహ్మణా సంక్షేమ వేదిక మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ప్రముఖ వేద పండితుడు భాస్కర్ శర్మ మాట్లాడుతూ వందలాదిగా హాజరైన అర్చకుల మధ్య ఈ వేడుకలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బ్రాహ్మణులందరు సమైక్యంగా ఉండాలని కోరారు. బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాసులు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో తమ సమాఖ్య ఎన్నో అద్భుతమైన వేడుకలను ఎంతో భారీగా నిర్వహిస్తోందని తెలిపారు.బ్రాహ్మణ సంక్షేమానికి తీవ్రంగా పోరాడుతున్న తమకు బ్రాహ్మణులందరు సహకరించాలని కోరారు. పురోహితులకు, అర్చకులకు ఉద్యోగ అవకాశాలు,వివాహ సమాచారం అందచేయడంలో తమ సమాఖ్య సహకారం అందిస్తుందన్నారు. ప్రముఖ వేదపండితులు బాలసుబ్రమణ్యం శర్మ, వేముల వెంకట కిషన్ రావు, నేరళ్ళ మల్లికార్జున రావు, శ్రీనివాసరావు,ఫణి బాబు, సదాశివ శాస్త్రి, సత్యనారాయణ శర్మ,పవన్ ప్రభాకర్ శర్మ,రాజేష్ కుమార్ శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమతమ అభిప్రాయాలు వెల్లడించారు.ఆతరువాత నిర్వహించిన సన్మాన వేడుక లో విశాఖపట్నం ఉత్తరాంధ్ర పురోహిత మిత్ర ఇతర బ్రాహ్మణ మిత్ర సంఘాలు నుంచి అర్చకులు కు మధురవాడ ప్రాంతం నుంచి గరిమెళ్ళ శ్రీకాంత్ శర్మ, గన్నవరపు సంజీవ్ కుమార్ శర్మ లతో పాటు దాదాపు 150 మంది అర్చకులను బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.


## నూతన ఆంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పైడి



**ఆర్మూర్, డిసెంబర్23(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండలానికి నూతనం గా అంబులెన్స్ మంజూరు కావడంతో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి అంబులెన్స్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడే అంబులెన్స్ ను ప్రజలు అత్యంత అవసరానికే ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, బిజెపి మండల అధ్యక్షులు గిరీష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కెర విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేక అవస్థలు పడుతున్న నిరుపేదలు



**వలిగొండ,డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో స్థలమున్నవారికి పేద ప్రజలకు ఇండ్లను కట్టిస్తామని ప్రకటించింది .ఇండ్లపై పేద వారు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు ఆశలను నిరాశపరచ కుండ ప్రభుత్వం ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజాపాలనలో పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి పేదలకు అందేటట్లు చూడాలని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.

### 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి,డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యేని వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందు కు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సేవలందించేందుకు కొత్త 108 వాహనాలను విడుదల చేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,వైస్ ఎంపీపీ యాది గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీలు వెంకట్ నర్సింహా రెడ్డి,కాసారపు శ్రీను,నర్సింహా, మాజి కో ఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్,మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి,గుండ్ల పల్లి నర్సింహా రెడ్డి, పుల్సింగ్,పురుషోత్తం రెడ్డి,రాములు, కోశాధికారి కొండల్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,కట్ట మహేష్ ,దాసరి రాజు, భైకం రాములు,మెండ వెంకటయ్య,శేఖర్,గోవింద్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట తప్పేదేలే

- ప్రజల కనీస వసతులన్నీ ఏర్పాటు చేస్తాం
- 41వార్డులో సామాజిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీ



**విశాఖదక్షిణం, డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గంలో ప్రజల సమస్యలతో పాటు, ?వారి అవసరాలు తీర్చే వసతులకు కల్పించడంలో తగ్గేదేలేదంటూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.41 వ వార్డు జేఎన్ఎం యుఆర్ఎం కాలనీలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ తో కలిసి సామాజిక భవనాన్ని సోమవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి,రిబ్బన్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మీడియాతో మాట్లాడుతూ 41 వ వార్డులో పెండింగ్ సమస్యలతో పాటు ప్రజలకు అవసరమైన సామాజిక భవనాలు, కనీస వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ మాట్లాడుతూ గత మూడేళ్లుగా వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేశామని, కోట్లాది రూపాయలతో ప్రజల అవసరాలు తీర్చే నిర్మాణాలు చేశామన్నారు. వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూడా 41 వ వార్డు ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌన్సిల్లో పోరాటం చేసి అయినా వారి సమస్యలు పరిష్కరించడంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. సామాజిక భవనం ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోష దాయకమన్నారు. ఇటువంటి నిర్మాణాలు, అభివృద్ధి మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్, జీవీఎంసీ అధికారులు, కూటమి నాయకులు, మహిళా నేతలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### అల్లు అర్జున్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

- పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్‌లో ఉండగా మూత్రం పోసే సన్నివేశంపై ఫిర్యాదు
- ఆ సన్నివేశం పోలీసులకు కించపరిచే విధంగా ఉందని ఆరోపణ



**మేడిపల్లి,డిసెంబర్23(ప్రజాక్షేత్రం):**

పుష్ప 2 చిత్రంలో పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్‌లో ఉండగా హీరో మూత్రం పోశాడని,కొన్ని సన్నివేశాలు పోలీసులను కించపరిచే విధంగా ఉన్నాయని హీరో అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్, నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు చేశారు.

# మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

- ఎవరింటి వద్ద వారే కూరగాయలు, ఆకుకూరలు పండించు కోవాలి
- వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసుకోవాలన్నారు
- జాతీయ రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయండి
- దేశీయ విత్తనాలతో పంటలు పండించడం అవసరం:పి శివప్రసాద్, జోనల్ కమిషనర్ 3, జి విఎంసి



**విశాఖపట్నం, డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

మిద్దె తోటల నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం అని పి శివప్రసాద్ పిలుపునిచ్చారు. జి వి ఎం సి కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం జోన్ త్రీ కార్యాలయం లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ నేతృత్వంలో సోమవారం కూరగాయల మొక్కలు యుసిడి ఆర్ పి లకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జాతీయ రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయండి అని కోరారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగంలోని వారంతా తమ ఇంటి వద్ద కూరగాయల వ్యర్థాలు ఎరువుగా తయారు చేసుకోవాలి అన్నారు. సాధ్యమైనంత వరకూ తమ ఇంటి మీద, బాల్కనీ లో, ఇంటి చుట్టూ ఉన్న ఖాళీ ప్రదేశాలలో కూరగాయలు, ఆకుకూరలు రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు వినియోగించకుండా పంటలు పండించాలి అని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలే ఆరోగ్యకరం, దేశీయ విత్తనాలతో పంటలు పండించడం అవసరం అని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో యుసిడి ఎపిడి ఎల్ రాము మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం అందరికీ అవసరం అని అన్నారు. ఆరోగ్యంగా జీవించడానికి అందరూ కూరగాయలు ఆకుకూరలు పండ్లు పండించేందుకు నేనెందుకు తాము సహకరిస్తామని అన్నారు. మన ఇంటి పంట కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. గతంలో ఇంటి వద్ద పంటలు పండించిన వారంతా తిరిగి పంటలు పండించే విధంగా కృషి చెయ్యాలి అని, కొత్తగా పంటలు పండించే వారికి ప్రోత్సాహం కల్పించాలని కోరారు.గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ బత్తిలి, వంజంగి ప్రాంతాలకు చెందిన వంకాయ, బాపట్ల మిర్చి, నాటు టమాటా, బంతి నారులతో మొక్కలు ఇస్తున్నాం అన్నారు. బాగా పెంచి ప్రతి ఒక్కరూ ఫొటోలు పంపించండి 8333849955 వాట్సాప్ నెంబర్ కు ఫొటోలు పంపించమని కోరారు. కొత్తగా పంటలు పండించే వారు ముందుగా ఆ ప్రాంతం ఫొటోలు తియ్యాలని, తర్వాత మొక్కలు నాటిన ఫొటోలు, మొక్కలు, పండ్లు కూరగాయలతో ఉన్న ఫొటోలు పంపించమని కోరారు ఈ కార్యక్రమంలో గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, పి సాయి బుద్దేష్ తదితరులు పాల్గొన్నారు.

## నక్షత్ర రెస్టారెంట్ పై అడిషనల్ ఎస్పీకి వినతిపత్రం అందచేసిన బాధితులు


**వికారాబాద్ జిల్లా,డిసెంబర్23( ప్రజాక్షేత్రం):**



రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల మండలం,ఘనపూర్ గ్రామా నివాసులము, పేరు ఎం మహేందర్, శంకర్, నాగరాజు సురేష్, మేము నిన్న అనగా తేదీ 22-12 -2024 ఆదివారం రోజున మధ్యాహ్నం సమయంలో దాదాపు 2: 30 గంటల నిమిషాల సమయంలో కండ్లపల్లి రెవెన్యూ చిట్టెంపల్లి గేటు ఉన్న నక్షత్ర రెస్టారెంట్ కు బిర్యానీ తినడానికి వెళ్ళాము. అనంతరం బిర్యాని తీసుకొని తింటుండగా అందులో డిష్ లు తోమే స్క్రబ్బర్ ఇనుప చూవ్వలు బిర్యానీలో రావడంతో, వీటి విషయంపై మేము నక్షత్ర రెస్టారెంట్ యజమానియాని, మాణిక్యరావు అలియాస్ మేషక్ కు ఫిర్యాదు చేసాము. కస్టమర్లు ఉన్న సమయంలో మీరు గొడవ చేయకండి మీకు వేరే బిర్యాని పెట్టిస్తాము అని చెప్పారు. అంటే మేము మాకు బిర్యాని అవసరం లేదు, బిర్యానీలో ఇనుప చూవ్వలు,రాళ్లు,చెత్తాచెదారం నాణ్యత లేని భోజనం పెట్టడం కరెక్ట్ కాదని,ఇదివరకు ఎన్నోసార్లు కూడా వచ్చాయని అడిగాము. మేము డబ్బులు ఇస్తున్నాం కదా మంచి బిర్యానీ ఇవ్వండి అని అడిగాము. అప్పుడు వారు మాపై దురుసుగా మాట్లాడుతూ అరే మీరు బిర్యాని తినే ముఖమే నారా మీది అంటూ యజమాని ఉప్పరిమాణిక్యరావు అలియాస్ మేషక్, పనిచేసే సిబ్బంది దాదాపు పది నుంచి 15 మంది మూకుమ్మడిగా మాపై దాడి చేశారు. మేము భయభ్రాంతులకు గురై పరిగెత్తి రోడ్డు దాటి వెళ్లిపోయాము. అయినా వారు మమ్మల్ని వెంబడించి పట్టుకొని కొట్టుకుంటూ రెస్టారెంట్ వద్దకు తీసుకొచ్చి, పనిచేసే సిబ్బంది గరిటెలతో ఇరుప రాడ్లతో కేబుల్ వైర్లతో కర్రలతో దాడి చేశారు. నక్షత్ర రెస్టారెంట్ యజమాని వాళ్ల భార్య అయినా సుమతమ్మ చెప్పులతో దాడికి దిగింది. అక్రమ దాడులకు పాల్పడుతూ రెస్టారెంట్ నాసిరకం భోజనం పెడుతూ,కస్టమర్లకుపై దులుసుగా ప్రవర్తిస్తూ దాడులకు దిగుతున్న నక్షత్ర రెస్టారెంట్ పైన చర్యలు తీసుకుని, రెస్టారెంట్లు సీజ్ చేయగలరని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ యొక్క మనవి. నక్షత్ర రెస్టారెంట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అడిషనల్ ఎస్పీకి వినతిపత్రం అందచెయడం జరిగింది.

## నిర్మాణంలో ఉన్న అమర్ రాజా కంపెనీ బిల్డింగ్‌లో అగ్ని ప్రమాదం

**శంషాబాద్ డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**



శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో ఓ బిల్డింగ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న అమర్ రాజా బ్యాటరీస్ కంపెనీ బిల్డింగ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మూడో అంతస్తులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడుతుండటంతో బిల్డింగ్‌లో పని చేస్తున్న ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు చల్లార్చారు. ఈ ఘటనలో అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని ఉద్యోగులు చెప్పారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడతామని వెల్లడించారు.

## 'కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి'

**అచ్చంపేట డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):**



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ నిండు సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించడం ముమ్మాటికి ఈ దేశంలో ఉన్న 150 కోట్ల మంది ప్రాథమిక హక్కుల పై దాడి జరిగినట్టుగానే భావించాల్సి ఉంటుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, ఖర్గే, రాహుల్ గాంధీ, టీపీసీసీ ఆదేశాలతో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సోమవారం అచ్చంపేట పట్టణంలో మహా నిరసన ర్యాలీ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు అంబేద్కర్ చిత్రపటాలను చేబూని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలు మాట్లాడుతూ... అమిత్ షాను భర్త రఫ్ చేసేంతవరకు నిరసన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య పరిపాలన విధానం అమలులో ఉందంటే అది మనందరికీ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పెట్టిన బిక్షనేనని ప్రధానంగా ఈ దేశంలో ఉన్న మహిళలకు ఓటు హక్కుతో పాటు అన్ని ప్రాథమిక హక్కులు ఉన్నాయంటే రాజ్యాం గమే కారణమని, బీజేపీ ప్రభుత్వం ఒక కుట్రపూరితంగానే రాజ్యాంగం పై దాడి చేస్తుందని విమర్శించారు. హోంమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంట్ లోపల బయట ఆందోళన కార్యక్రమాలు ఎంపీలందరూ చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాలకులు పాటుపడాల్సిం ది పోయి బీజేపీ ప్రభుత్వం ఈ దేశంలో మనుస్మృతిని నిచ్చెన మెట్ల వ్యవస్థను తీసుకువచ్చి రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి తో పాటు భారత రాజ్యాంగాన్ని అవును పరచడమే లక్ష్యంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాయకులు నీచ ప్రజాస్వామ్య విధానానికి శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు.

రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా ఎక్కడ బిజెపి క్యాడర్ను ఆదరించకుండా.. రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా ప్రజలే తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ లాయర్ రాజేందర్, కట్ట గోపాల్ రెడ్డి, అంబేద్కర్ వాదులు శ్రీశైలం, ఆనంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, ప్రజాప్ర తిథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**శంకర్ పల్లి, డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ఫత్తేపూర్ వార్డు లోని అపోస్తులు ఫిలిప్పీ మినిస్ట్రీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సిస్టర్ ప్రేమీల మాట్లాడుతూ ప్రభు నందు విశ్వాసము గా ఉండాలని అన్నారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రాస్టర్ సతీష్, సిస్టర్ శాంతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఫార్మాసిటీలో ప్రమాదం పై విచారణకు ఆదేశం

- కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి,డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):**

పరవాడ ఫార్మసిటీలో సోమవారం ఉదయం రక్షిత్ డ్రగ్స్ ఫార్మా కంపెనీలో హైడ్రోజన్ సల్ఫైయిడ్ వాయువులు విడుదలై తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశించారు. ఈ ఘటనలో ఒడిశాకు చెందిన ఇద్దరు కార్మికులు దేవ్ బాగ్ 38 సంవత్సరాలు,ఉగ్రేస్ గౌద 26 సంవత్సరాలుగా గుర్తించినట్లు తెలిపారు.తీవ్ర అస్వస్థతకు గురయిన కార్మికులకు కిమ్స్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.వారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వైద్యులు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా పరిశ్రమలు, పొల్యూషన్ కంట్రోల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## దేవుని ఎర్రవల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**చేవెళ్ల డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం)**



చేవెళ్ల మండలం, దేవుని ఎర్రవల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సాంప్రదాయ దుస్తులతో బోనం ఎత్తుకొని, అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. పోచమ్మ తల్లి దీవెనలతో వర్షాలు బాగా కురవాలని గ్రామంలోని ప్రజలందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలను ఉండాలని పోచమ్మ తల్లి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి, జంగయ్య గౌడ్, సామ రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, మైపాల్, శ్రీనివాస్ , సామ విటల్ రెడ్డి, శ్రీశైలం, ఎగిరే మల్లేశం, బేగరి అరుణ్ కుమార్, సత్యనారాయణ, అనిల్, ఎగిరే రమేష్, రామచంద్ర, నర్సింలు, దశరథ్, శీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీతేజ్ కుటుంబానికి పుష్ప మూవీ నిర్మాత రూ.50 లక్షల ఆర్థికసాయం




హైదరాబాద్ డిసెంబర్ 23 (ప్రజాక్షేత్రం):

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్‌ను 'పుష్ప 2' నిర్మాత నవీన్‌తో కలిసి సినిమా ఫొటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించారు. అనంతరం పుష్ప 2 నిర్మాతతో కలిసి కోమటిరెడ్డి రూ. 50 లక్షల చెక్కును మృతి చెందిన రేవతి భర్త భాస్కర్‌కు అందజేశారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని.. దేవుడు దయవల్ల అతడు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సినిమా ఇండస్ట్రీ ఏపీకి వెళ్తుంది అనే దానిపై కూడా మాట్లాడుతూ.. 'సినీ ఇండస్ట్రీ ఎక్కడికి పోదు. మద్రాసు కంటే ఎన్నో ఫెసిలిటీస్ ఉన్న ప్లేస్. ఇక్కడి రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రపంచస్థాయి సినిమాలు, హాలీవుడ్ సినిమాలు కూడా షూటింగ్ చేసుకుంటున్నాయి. మీరు తరలిపోతున్నాయా అని అడుగుతున్నారు. సోషల్ మీడియా ఇలాంటివే ప్రచారాలు చేస్తున్నారు. ప్రతీదాన్ని రాజకీయం చేయొద్దు. ఇంతపెద్ద ఇన్సిడెన్స్ జరగడం నాకే చాలా బాధగా ఉంది. నా కుటుంభంలో ఓ సభ్యురాలు పోయినంతగా బాధపడుతున్నా నేను. ఎందుకంటే ఆ కుటుంబం పరిస్థితి చూసి చాలా బాధగా అనిపిస్తుంది. అందుకే దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చెయొద్దు' అని తెలిపారు. అలాగే ఎవరి పైనా దాడులు చేసినా చట్టం ఊరుకోదని కఠిన చర్యలు తప్పవని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు.

## సినీ నటులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్, డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాజకీయాలు అల్లు అర్జున్ వివాదం చుట్టూనే తిరుగుతున్నాయి. అల్లు అర్జున్‌పై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచు కుపడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. గొప్ప వాళ్ళం అని విర్రవీగే సినీ నటులకు ఎమ్మెల్యే యెన్నం సూటి ప్రశ్న వేశారు. సినీ నటులు ఎవరైనా స్కూళ్లను, హాస్పిటల్స్‌ను దత్తత తీసుకున్నారా అని నిలదీశారు. సామాజిక అంశాలపై స్పందించడానికి కూడా సినీ నటులు డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. సినీ తారలు సినిమాల్లోనే కాదు నిజ జీవితంలో కూడా నటిస్తున్నారన్నారు. పిల్లలకు పుస్తకాలు ఇద్దామని అంటే తనకేం వస్తుందని ఒక నటుడు అన్నారన్నారు. సినీతారలు రాతి హృదయంతో ఉంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ముప్పై వేల జీతం వచ్చినా మూడు వేల రూపాయలతో టికెట్ కొని సినీతారల స్టార్ డం కాపాడుతున్నారన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే రామ్ చరణ్, అల్లు అర్జున్ వస్తారని నమ్మకం లేదని.. ఈ నటుల కంటే సోనూ సూద్ నయమన్నారు. ఈ నటుల కంటే సమంత, మంచు లక్ష్మి ఎంతో ఆదర్శంగా ఉంటారని తెలిపారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటూ కృత్రిమ సమాజంలో బతుకుతున్నారన్నారు. అర్థరాత్రి పబ్బుల్లో, గోవాలో పార్టీల్లో నటులు ఉంటారన్నారు. ప్రజలకు ఇబ్బందులు వస్తే కనీసం ఒక్కరూ కూడా స్పందించరని మండిపడ్డారు. పాపులారిటీలో సినీ నటుల కంటే రాజకీయ నాయకులు తక్కువగా కనిపిస్తారు కానీ ప్రజా సంబంధాల విషయంలో తామే చాలా బెటర్ అని అన్నారు. ప్రజలను మనుషులుగా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. తమిళ నటులకు ఉన్న సామాజిక స్పృహ తెలుగు నటులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇండియాలో రికార్డు హిట్స్ ఇచ్చాం కదా అని అన్నారు. వైద్యానికి, చదువుకి దాచుకున్న డబ్బులతో వాళ్ళ సినిమాలకి వెళ్తే అభిమానుల గుండెల్లో గుణపాలు దించుతున్నారంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ నటులను, టెక్నిషియన్లను రెండు మూడు కుటుంబాలు తొక్కేస్తున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వాళ్ళకి ఎన్ని అవకాశాలు ఇచ్చారో లెక్క తీద్దామా అని అన్నారు. "సినీ ఇండస్ట్రీ నుంచి ఎవరైనా చర్చకు వస్తే నేను తెలంగాణకు జరిగిన అన్యాయంపై లెక్కలు బయట పెట్టడానికి రెడీ" అంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు..

## అల్లు అర్జున్‌కు బిగ్ షాక్..

- విచారణకు రావాలని నోటీసులు



హైదరాబాద్ డిసెంబర్ 23(ప్రజాక్షేత్రం):

సినీ నటుడు అల్లు అర్జున్ కు పోలీసులు నోటీసులు అందజేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణ కు హాజరు కావాలని ఆదేశించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీ తేజ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ఈ ఘటనపై విచారణకు రావాలని చిక్కడపల్లి పోలీసులు హీరో అల్లు అర్జున్‌కు సోమవారం సాయంత్రం 8 : 30 గంటల సమయంలో నోటీసులు ఇచ్చారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన అల్లు అర్జున్ ఒకరోజు చంచల్‌గూడ జైలులో గడిపిన విషయం తెలిసిందే. హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలై ఇంటికొచ్చారు.

# భూభారతిలో కాస్తు కాలమ్

- ఆ రైతులకు భారీ ఉపశమనం



ప్రజాక్షేత్రం తెలంగాణ బ్యూరో:

భూభారతి (రికార్డ్ ఆఫ్ రెవెన్యూ -2024) బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించింది. ఇందులో కాస్తు కాలమ్/అనుభవదారు కాలమ్‌ను పునరుద్ధరించింది. దీంతో దశాబ్దాలుగా భూములు దున్నుకున్న వారి పేర్లు ఇప్పుడు తిరిగి రికార్డుల్లోకి ఎక్కే అవకాశం ఉంది. ఈ అంశం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే కాస్తు కాలమ్ పునరుద్ధరణపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు చర్చ జరుగుతున్నది. ఏనాడో మార్పు జరిగిపోయిందని, ఇప్పుడు తిరిగి పేర్లు రాస్తామంటే గొడవలు తలెత్తుతాయని అభిప్రాయపడుతున్నది. అయితే ఎవరికి ఎవరితో గొడవలు తలెత్తుతాయి? ఎవరికి ఇబ్బంది? నాలుగైదు దశాబ్దాల నుంచి ఆ భూమి రికార్డుల్లో పేర్లను తిరిగి రాయడం ద్వారా ఏ హక్కుదారుడికి సమస్య? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

### 'కాలమ్'కు చారిత్రక నేపథ్యం

తెలంగాణలో కాస్తు కాలమ్‌కు చారిత్రక నేపథ్యం ఉంది. కౌలుదారు పట్టాదారుడైన చరిత్ర సైతం ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, నక్సల్బరీ ఉద్యమాల ద్వారా లక్షలాది ఎకరాలు పేదలకు దక్కాయి. 1.30 కోట్ల ఎకరాల్లో 30 లక్షలకు పైగా రైతులు దున్నుకున్నవే. అయితే వీటిలో కొందరికి హక్కులు దక్కాయి. చాలా మంది రికార్డుల్లో దశాబ్దాలుగా కొనసాగారు. ధరణి వారి పట్ల దారుణంగా వ్యవహరించింది. వారి పేర్లను తొలగించడంతో ఆ భూములు దిక్కు లేకుండా పోయాయి. అనేక క్రయవిక్రయాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కాస్తు కాలమ్‌ను కొనసాగించడం చాలెంజ్‌తో కూడుకున్నదే. అయినా భూభారతిలో ఈ కాలం ఉండాలంటూ చాలా మంది సూచించారు. అయితే ఇప్పుడు సాధ్యాసాధ్యాలపై మార్గాలను అన్వేషించాల్సిందే. నెహ్రూ మాటల ప్రకారం.. 'ఎట్లా వచ్చారనేది ముఖ్యం కాదు, పొషిషన్‌ని కాపాడాలి. ఇది ప్రభుత్వ బాధ్యత.'

### ఎవరికి మేలు చేశారంటే..

భూ రికార్డుల ప్రక్షాళన, ధరణి పోర్టల్‌తో దొరలు, దేశ్‌ముఖ్‌లు, ఏనాడో అమెరికా, యూకేలకు వెళ్లిపోయిన పెద్దోళ్లు, పట్టణాల్లో బాగా స్థిరపడిన సంపన్నులకే మేలు జరిగిందన్న అభిప్రాయం ఉన్నది. భూ రికార్డుల ప్రక్షాళన తర్వాత రెవెన్యూ రికార్డులను కంప్యూటీకరించారు. అందులో తరతరాలుగా దున్నుకుంటున్న పేదల పేర్లను కాస్తు కాలమ్/అనుభవదారు కాలమ్/కల్టివేషన్ కాలమ్ నుంచి తొలగించారు. ఎలాంటి సంప్రదింపులు, విచారణ లేకుండానే ఏకపక్షంగా తీసేశారు. అనుభవదారు కాలమ్‌ని ఎత్తేశారన్న ప్రచారం సరైంది కాదు. ఆ కాలమ్‌లో దున్నేవాళ్ల పేర్లు తొలగించి పట్టాదారు పేర్లనే రాశారు. రికార్డుల్లో కాస్తు కాలమ్‌లో కొనసాగుతూ భూమి హక్కులు లేకపోయినా దశాబ్దాలుగా దున్నుకొని జీవిస్తున్న వారి సంఖ్య లక్షల్లోనే ఉంది. కానీ ధరణి పోర్టల్ అమల్లోకి తీసుకొచ్చేటప్పుడు ఎలాంటి చట్టం, జీవో, సర్క్యులర్ లేకుండానే వీళ్ల పేర్లను తొలగించారు. కౌలుదారుకు ప్రభుత్వం ఎందుకు జవాబుగా ఉంటుందన్న గత ప్రభుత్వపు వాదనతో వాటిల్లిన నష్టం అంతా ఇంతా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 18 లక్షల ఎకరాల భూమికి సంబంధించి డేటాలో పేర్లు మారాయి. తమ భూమి కాదని వదిలేసుకొని వెళ్లిపోయిన భూస్వాములు ఊర్లలోకి వచ్చారు. వారికే పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేశారు. బెదిరింపులకు పాల్పడుతూ పొషెషన్‌లో ఉన్న పేదలను వెళ్లగొట్టి రియల్టర్లు కొనుగోలు చేసిన ఉదంతాలు ప్రతి జిల్లాలోనూ ఉన్నాయి. రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు భూస్వాములు తిరిగి ఓనర్లు అయ్యారు. పేదలు పొజిషన్‌లో ఉన్న భూములనే మళ్లీ అమ్మేసిన ఉదంతాలు అనేకం దర్శనమిస్తున్నాయి. ఉదాహరణకు రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం గిరి కొత్తపల్లి, జనగామ జిల్లా అడవి కేశవాపురం రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తే ఎన్ని వందల ఎకరాలు చేతులు మారాయో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి గ్రామాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం ఉన్నాయి.

### పెండింగ్‌లో 9 లక్షల అప్లికేషన్లు

అనుభవదారుకు, కౌలుదారుకు మధ్య సంబంధం లేదు. వారసత్వంగా భూమి వచ్చినా పట్టాదారు పేరు దగ్గర తండ్రి లేదా తాత, కాస్తు కాలమ్‌లో వారసుల పేర్లు ఉన్నాయి. అలాగే భాగ పంపకాలు జరగని భూముల్లోనూ హక్కుదారుల పేర్లు ఉన్నాయి. సాదాబైనామాల కింద కొనుగోలు చేసిన సందర్భాల్లోనూ కాస్తు కాలమ్‌లో పేర్లు రాశారు. అలాంటి అప్లికేషన్లు తొమ్మిది లక్షల వరకు పెండింగులో ఉన్నాయి.

# ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వ్యాఖ్యలు

- 70 గంటల పనిదినాలపై కొనసాగుతున్న చర్చ
- విభేదించిన ఎంపి కార్తీ చిదంబరం



న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:

అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటలు చొప్పున పని చేయాలంటూ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలపై చర్చ కొనసాగుతూనే ఉంది. తాజాగా ఆయన అభిప్రాయాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం విభేదించారు. సుదీర్ఘంగా పని చేయాలని చెప్పడం అర్థరహితం అని, ముందు సమర్థతపై దృష్టిపెట్టాలని కౌంటర్ ఇచ్చారు. '70 పని గంటల విధానాన్ని సమర్థిస్తూ నారాయణమూర్తి గత కొంతకాలంగా వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ కార్యక్రమంలో ఆయన మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'భారత్ వారానికి ఆరు పనిదినాల నుంచి ఐదు రోజుల పనికి మారడంపై నేను తీవ్ర అసంతృప్తిగా ఉన్నా. వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై నాకు నమ్మకం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయులు విశ్రాంతి తీసుకోవడం కాదు త్యాగాలు చేయాలి. నేను ప్రతిరోజూ ఉదయం 6.30 గంటలకే ఆఫీసుకు వెళ్లి.. రాత్రి 8.40 గంటలకు బయటికొస్తా. వారానికి ఆరున్నర రోజులు పనిచేస్తా' అని వ్యాఖ్యానించారు. దీనిపై కార్తీ చిదంబరం స్పందిస్తూ.. నారాయణమూర్తి అభిప్రాయంపై విమర్శలు గుప్పించారు. 'సుదీర్ఘంగా పనిచేయడం అనేది అర్థరహితం. దానికి బదులుగా సమర్థతపై దృష్టిపెట్టాలి. అసమర్థమైన, నాసిరకం మౌలిక సదుపాయాలు, సౌకర్యాలను ఎదుర్కొంటూ మన రోజువారీ జీవితం ఒక పోరాటంలా సాగుతోంది. మంచి సామాజిక క్రమం, సామరస్య పరిస్థితుల కోసం వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యం. వాస్తవానికి మనం వారానికి 4 రోజుల పని విధానానికి మారాలి. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల కల్లా పని ముగియాలి' అని కాంగ్రెస్ ఎంపీ వివరించారు. ఆ మధ్య ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన 'ది రికార్డ్' అనే పాడ్‌కాస్ట్ తొలి ఎపిసోడ్‌లో మాట్లాడిన నారాయణమూర్తి.. ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్‌లో ఉత్పాదకత తక్కువని అన్నారు. అందుకే దేశ యువత మరిన్ని గంటలు అధికంగా శ్రమించాలన్నారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత జపాన్, జర్మనీ వంటి దేశాలు ఎలాగైతే కష్టపడ్డాయో.. మనమూ అలాగే శ్రమించాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. కొందరు ఉద్యోగ జీవితంలో ఉండే ఇబ్బందులను లేవనెత్తగా.. మరికొందరు బాస్‌లు మాత్రం నారాయణమూర్తి అభిప్రాయాన్ని స్వాగతించారు.

# సిఎం రేవంత్‌తో భేటీ కానున్న సినీ ప్రముఖులు

- తాజా పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై చర్చ
- దిల్ రాజు అమెరికా నుంచి వచ్చాక భేటీ ఖరారు
- నిర్మాత నాగవంశీ వెల్లడి



హైదరాబాద్,ప్రజాక్షేత్రం

సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎంను కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ మూవీ విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అని అడగ్గా.. 'ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ ఆపలేరు. ఈసారి నుంచి ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటాం. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుంది. ప్రతిచోటా మేం ఫాలోఅప్ చేయలేం కదా.. ఒక వేళ అలా ఫాలోఅప్ చేస్తామని చెప్పినా అది నమ్మశక్యంగా ఉంటుందా? మా పరిధిలో ఉన్నంతవరకూ తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ఇటీవల జరిగిన ఘటనలు మరోసారి జరగకుండా చూసుకోవడానికి ప్రయత్నిస్తాం' అని సమాధానమిచ్చారు. అలాగే, ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కు షిఫ్ట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది కదా? దానిపై మీ సమాధానం ఏంటి అని అడగ్గా, 'నేను చాలా డబ్బులు పెట్టి హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నా. మరో ప్రాంతానికి ఎందుకు వెళ్తాను. ఇండస్ట్రీకి ఏపీ ప్రభుత్వం నుంచి ఎప్పుడూ సపోర్ట్ ఉంటుందని పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చెబుతూనే ఉన్నారు. అప్పటినుంచి రిలీజ్ అయిన సినిమాలకు కూడా సపోర్ట్ ఇస్తూనే ఉన్నారు' అని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన.. దాని తదనంతర పరిణామాలు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో కొత్త సినిమాలకు టికెట్ రేట్లు పెంచేది లేదని, బెనిఫిట్ షోలకూ అనుమతి ఇవ్వమని తెలంగాణ సర్కారు ప్రకటించడంతో చిత్ర పరిశ్రమ వర్గాలు ఒక్కసారిగా షాకయ్యాయి. మరో 20 రోజుల్లో సంక్రాంతి సందర్భంగా వరుస సినిమాలు బాక్సాఫీస్‌కు క్యూ కడుతున్నాయి. ఇందులో భారీ బడ్జెట్, అగ్ర కథానాయకుల సినిమాలు ఉండటంతో వాటి వసూళ్లపై తీవ్ర ప్రభావం పడనుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మించిన 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం'లతో పాటు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ నిర్మిస్తున్న 'డాకు మహారాజ్' కూడా సంక్రాంతికే విడుదల కానుంది. 'పుష్ప2'కు ఇచ్చినట్లే వీటికి కూడా ప్రీమియర్ షోలు, టికెట్‌రేట్ల పెంపు ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ, సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మొత్తం పరిస్థితులనే మార్చేసింది. సినిమాలకు సంక్రాంతి సీజన్ ఎంతో కీలకం. అగ్ర కథానాయకుడి నుంచి, చిన్న హీరో వరకూ కుదిరితే తమ మూవీని ముగ్గుల పండగకు తీసుకొద్దామని అనుకుంటారు. తెలంగాణ సర్కారు తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో సీఎం రేవంత్‌నే నేరుగా కలిసి, చిత్ర పరిశ్రమకు కలిగే నష్టాన్ని వివరించనున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి సినిమాల టికెట్ రేట్లు, ఇతర మినహాయింపుల విషయంలో చర్చించనున్నారు. ఇటీవలే నిర్మాత దిల్‌రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవిని ఇచ్చింది. ఆయన్ను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నియమించింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన వస్తే కానీ, తదుపరి కార్యాచరణ ఏంటన్నది తెలియదు.